



నేటి దినపత్రిక
19 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026
పేజీలు 8

# అసత్యమే జగన్ నైజం

- వివేకా హత్య నుంచి తిరుమల లడ్డూ కల్తీ వరకూ అదే ధోరణి
- ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నాలు నుంచి తిరుమల లడ్డూ కల్తీ వరకు జగన్ మోహన్ రెడ్డి అసత్యాలే చెబుతున్నారని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ

మిగతా 2లో...

# అక్షరాంధ్ర.. స్వర్ణాంధ్రకు వెలుగుబాట

- చదువు సొంతమైతే స్వప్నాలు సాకారమే
- సమిష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** గౌరవ ముఖ్యమంత్రి దార్శనికత అయిన స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యాల సాధనకు, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని.. చదువు సొంతమైతే స్వప్నాలు సాకారమవుతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ అర్బన్ పరిధిలోని కొత్తపేటలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం సాయంత్రం సందర్శించారు. అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలతో ముచ్చటించి, చాలా సరళంగా విద్య ఒంటబట్టేలా అమలుచేస్తున్న బోధనా పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వయోజనులైన దాదాపు 96 వేల మంది నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. నిరక్షరాస్యులయిన స్వయం సహాయక సంఘు మహిళలను కూడా గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ప్రత్యేక తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. మార్చి నెలలో వారికి అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ, మెప్మా, పంచాయతీరాజ్, మునిసిపల్ వంటి సమన్వయ శాఖల భాగస్వామ్యంతో

మిగతా 2లో

# మౌలిక సదుపాయాలే లక్ష్యం

**రహదారులు, లైటింగ్‌తో హనుమాన్ జంక్షన్‌కు నూతన కాంతి : ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు**





హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లో సుమారు రూ.3.01 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ఆయన బుధవారం శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే, ఈ పర్యటనలో భాగంగా రహదారుల నిర్మాణం, సుందరీకరణ పనులను ప్రారంభించారు. రూ.2.70 కోట్ల నిధులతో చేపట్టనున్న ఆర్ అండ్ బి రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎస్.ఎన్.పాలెం హౌసింగ్ కాలనీలో ఎంపీపీ, గ్రామ పంచాయతీ నిధులు రూ.21.25 లక్షలతో పూర్తయిన అంతర్గత రహదారులను ప్రారంభించారు. హనుమాన్ జంక్షన్ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అయిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను సాకారం చేస్తూ, రూ.10 లక్షల పంచాయతీ నిధులతో 58 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, ఎల్‌ఈడీ దీపాలు అమర్చడంతో పాటు డివైడర్ మధ్యలో మొక్కలు నాటి రహదారిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని, గెలిచిన తర్వాత అన్ని వర్గాలను కలుపుకుని అభివృద్ధి పథంలో నడవడమే తన విధానమని తెలిపారు. గతంలో నిరాదరణకు గురైన మల్లవల్లి పారిశ్రామిక ప్రాంతం తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత గణనీయంగా అభివృద్ధి చెందిందని, అక్కడ భూముల విలువలు కూడా పెరిగాయని పేర్కొన్నారు. తిరుమల వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలపై రాజకీయ విమర్శలు చేయడం తగదని హితవు పలికిన ఆయన, దేవుడిని వివాదాల్లోకి లాగడం ఎవరికీ మంచిది కాదన్నారు. తెలుగు భాష పరిరక్షణకు

2



# ప్రతి రైతుకు... పట్టాదారు పాస్ పుస్తకం

**సజావుగా పంపిణీ చేయాలి**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలను సజావుగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఉయ్యూరు మండలంలో పర్యటించి తహసిల్దార్ కార్యాలయాన్ని, ఆకునూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించడంతోపాటు, ప్రతి రైతుకు ముసాయిదా పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చి ధ్రువీగించుకున్నారా లేదా క్షేత్రస్థాయిలో రీ సర్వే ఎలా జరిగిందో పరిశీలన చేశారు. ఆ గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడారు.

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## అక్షరాంధ్ర.. స్వర్ణాంధ్రకు వెలుగుబాట



కార్యక్రమం అమలవుతోందన్నారు. అక్షరాస్యత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ చొరవకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరి సమష్టి కృషి కలిస్తే అక్షరాంధ్ర నుంచి స్వర్ణాంధ్రకు నిజమైన వెలుగుబాట సాధ్యమవుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## అసత్యమే జగన్ నైజం

అధ్యక్షురాలు గద్దె అనురాధ విమర్శించారు. తిరుమల లడ్డూ కల్తీ అనేది డబ్బుల కోసం జరిగిన సాధారణ అవకతవక కాదని, ఇది హిందూ మతం పవిత్రతపై, వెంకటేశ్వర స్వామి ప్రసాదంపై జరిగిన పెద్ద కుట్ర అని గద్దె అనురాధ స్పష్టం చేశారు. కోట్లాది భక్తుల మనో భావాలను దెబ్బతీసే ఈ చర్యను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమన్నారు. ఏ నివేదికలోనూ తిరుమల లడ్డూ కల్తీపై క్లీన్ చిట్ ఇవ్వలేదన్నది వాస్తవమని ఆమె గుర్తుచేశారు. తిరుమల వెంకటేశ్వర స్వామికి ఏడుకొండలు ఎందుకు రెండు కొండలు చాలు అనే విధంగా మాట్లాడిన ఆలోచనా ధోరణి నుంచే పుట్టినదే ఈ లడ్డు కల్తీ అని అన్నారు. కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన లడ్డూ ప్రసాదంపై జరిగిన కల్తీని కూడా తేలికగా కొట్టిపారేసే ప్రయత్నాలు జగన్ అండ్ కో లు చేస్తున్నారన్నారు. చీఅండీ నివేదికలో నెయ్యిలో ఫిష్ ఆయిల్, ఇతర కొవ్వు పదార్థాలు ఉండే అవకాశం ఉందని పేర్కొనగా, సిట్ విచారణలో నెయ్యి కల్తీ జరిగిందని తేల్చి చెప్పిందని ఆమె తెలిపారు. ఈ కల్తీ లడ్డూలను అయోధ్యకు కూడా పంపించి మరోసారి పాపం చేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఒక్క ఘటన కాదని, ఇది హిందూ మతాన్ని, దేవాలయాల పవిత్రతలపై జరిగిన దాడి అని గద్దె అనురాధ అన్నారు. నిజాలను దాచిపెట్టి, అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టేలా జగన్ చేసిన ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు గ్రహించాలన్నారు. అసలు పాలు అనే వాటిని వాడకుండా నెయ్యి తయారు చేశారు అంటే ఎంతటి ఘాతుకానికి దిగారో అర్థమవుతుందన్నారు.

## మౌలిక సదుపాయాలే లక్ష్యం



తాను కట్టుబడి ఉన్నానని, అనుచిత భాష వాడకం వల్ల తెలుగు భాష గౌరవానికి భంగం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భాషా పరిరక్షణకు ప్రత్యేక చట్టం అవసరమని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై గళమెత్తుతానని వెల్లడించారు. తాను శాసనసభ్యుడైన తర్వాత ఒక్క వైసీపీ కార్యకర్తపై కూడా అక్రమ కేసు నమోదు చేయలేదని, పారదర్శకమైన, అవినీతి రహిత పాలననే తన లక్ష్యమని తెలిపారు. జంక్షన్ వాసుల చిరకాల వాంఛ నెరవేరడంతో రాత్రివేళల్లో రహదారులు కాంతివంతంగా మారి ప్రమాదాలు తగ్గాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వర రావు, బీజేపీ మండల అధ్యక్షులు జింకా నలగామరాజు, బాపులపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, సర్పంచ్ సరిపల్లి కమలాబాయి, టిడిపి నాయకులు మూల్పూరి సాయికల్యాణి, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల గోపాలకృష్ణ, పుట్టా సురేష్, ఏఎంసీ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, మొవ్వ వెంకటేశ్వరరావు, గండేపూడి నితీష్, జిల్లా బీజేపీ నాయకులు, తోటా మురళి, గ్రామ ఉప సర్పంచ్ దుట్టా శ్రీమన్నారాయణ, చిన్నాల లక్ష్మీ నారాయణ, కొమ్మారెడ్డి రాజేష్, కలపాల కుమార్, మొవ్వ వేణుగోపాల్, కర్రా ప్రసాద్ పాల్, చింతల అప్పారావు, కొల్లూరు చంద్రకాంత్, మాలావతుల శ్రీనివాసరావు, అడపా అంజిబాబు, చలసాని శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు వడ్డీ శివనాగేశ్వరరావు, బాపులపాడు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్, చిమట రవివర్మ, భవాని శంకర్, ఆర్నేపల్లి సూరిబాబు, అక్కినేని ధర్మరాజు, కొనకళ్ళ దుర్గారావు, వేగే కృష్ణారావు, ఆలూరి రాంబాబు, స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం





(మొదటిపేజీ తరువాయి)

ప్రతి రైతుకు ముసాయిదా పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చి ధ్రువీకరించుకున్నారా లేదాపూర్వము చేసిన సర్వేలో విస్తీర్ణంలో ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా లేదా, పట్టాదారు పాస్ పుస్తకాల సరిగా ఉన్నాయా లేదా అని రైతులను విచారించారు. సరిగా ఉన్నాయని రైతులు చెప్పడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఏమైనా వ్యత్యాసాలు ఉంటే ఎలా పరిష్కరిస్తారు అని కలెక్టర్ ప్రశ్నించగా రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ సిసిఎల్ఏ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామని సర్వే సిబ్బంది కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్, తహసిల్దార్ సురేష్, రీ సర్వే డీటీ వెంకటేశ్వరరావు, ఆర్ ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో కీర్తి పొందిన శ్రీ చైతన్య కంచికచర్ల విద్యార్థులు




**వత్సవాయి, మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య స్కూల్, కంచికచర్ల బ్రాంచ్ విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన నాసా నిర్వహించిన “లివ్ ఇన్ ఎ హెల్తీ స్పేస్” పోటీ2026లో ప్రపంచ స్థాయిలో 3వ బహుమతి సాధించి ఘనత సాధించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 34 విజేత ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచి విజయవాడ జోన్‌కు గర్వకారణమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఈ జి ఎం మురళి కృష్ణ,ఆర్ ఐ వినోద్ ,కోఆర్డినేటర్ సురేష్,,ప్రిన్సిపల్ సుధాకర్ ,అకాడమిక్ డీన్ కిరణ్ కుమార్, నాసా మెంటార్ రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విజయం విద్యా ప్రమాణాలకు నిదర్శనమని అని ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు

## నగరాభివృద్ధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పాత్ర కీలకం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరాభివృద్ధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పాత్ర కీలకం అని, ఆ ప్రాంతాలలో గల సమస్యలను తెలి య జే య ా ల ని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ మెంబర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పరిధిలో గల వెల్ఫేర్ అసోసియేషన్ ఉన్న ప్రాంతాలలో గల సమస్యలను తమకు తెలియజేయాలని, ప్రతి చిన్న సమస్యనైనా క్షేత్రస్థాయిలో వారేచూడగలరని కావున నగరాభివృద్ధికి వారు కూడా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వి. వెంకటేశ్వరరావు, సెక్రెటరీ కే.జీ రామారావు, సభ్యులు పాల్గొన్నారు.

# ఎం.ఎస్.ఎం.ఈ లపై అనుసరణ భారం తగ్గింపే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం

### ఏపీలో ఇన్నోవేటివ్ స్కీమ్ కింద 74 హోస్ట్ ఇన్‌స్టిట్యూట్లకు ఆమోదం, 36 సంస్థలకు నేరుగా మద్దతు

### కేంద్ర ఎం.ఎస్.ఎం.ఈ, కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే వెల్లడి

### ఎం.ఎస్.ఎం.ఈ నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎం.ఎస్.ఎం.ఈ చాంపియన్స్ పథకం కింద అమలు చేస్తున్న ఎం.ఎస్.ఎం.ఈ ఇన్నోవేటివ్ స్కీమ్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 74 హోస్ట్ ఇన్‌స్టిట్యూట్లు ఆమోదం పొందగా, 36 సంస్థలకు నేరుగా మద్దతు లభించి, మొత్తం 129 ఇన్నోవేటివ్ ఆలోచనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కేంద్ర ఎం.ఎస్.ఎం.ఈ, కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలిపారు. దేశవ్యాప్తంగా 773 హోస్ట్ ఇన్‌స్టిట్యూట్లు ఆమోదించబడ్డాయని, వీటిలో 410 సంస్థలకు నేరుగా మద్దతు అందుతోందని, ఇప్పటివరకు 1,418 ఇన్నోవేటివ్ ఆలోచనలకు ఆమోదం లభించిందన్నారు. లోక్ సభలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ ఎం.ఎస్.ఎం.ఈ నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా,కేంద్ర ఎం.ఎస్.ఎం.ఈ, కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎం.ఎస్.ఎం.ఈ లపై అనుసరణ భారం తగ్గింపే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.డిజిటలైజేషన్, నియంత్రణ సరళీకరణ, ఇన్నోవేషన్ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను బలోపేతం చేసే దిశగా పలు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎం.ఎస్.ఎం.ఈ లపై నియంత్రణ నిబంధనలు, పన్నులు, నాణ్యత ప్రమాణాలు, నివేదికల బాధ్యతల వల్ల ఏర్పడుతున్న అనుసరణ భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డిజిటలైజేషన్ తో పాటు నియంత్రణ సరళీకరణ చర్యలను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ ల నమోదు ప్రక్రియను సులభతరం చేయడానికి 01 జూలై 2020న ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ప్రారంభించామని, ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో, కాగితరహితంగా, స్వీయ ప్రకటన ఆధారంగా జరుగుతోందని కేంద్ర సహాయ మంత్రి శోభా కరంద్లాజే వివరించారు. అలాగే అసంఘటిత సూక్ష్మ పరిశ్రమలను అధికారిక వ్యవస్థలోకి తీసుకురావడానికి 11 జనవరి 2023న ఉద్యోగం అసిస్ట్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించామని, దీని ద్వారా ఈ సంస్థలు ప్రాధాన్య రంగ రుణాల లాభాలు పొందుతున్నాయని తెలిపారు. 2012 నాటి ప్రజా కొనుగోలు విధానంలో అనుసరణల సంఖ్యను 7 నుండి 4కి తగ్గించామని, ప్రభుత్వ ఈ-మార్కెట్ ప్లేస్ పోర్టల్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఈ లకు ప్రభుత్వ కొనుగోళ్లు మరింత సులభతరంగా జరిగాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల అనుమతి ప్రక్రియలను ఒకే ప్లాట్‌ఫామ్‌లో కలిపే విధంగా నేషనల్ సింగిల్ విండో సిస్టమ్ అభివృద్ధి చేయబడిందని తెలిపారు. రూ.40 లక్షల వరకు సరుకుల సరఫరాకు, రూ.20 లక్షల వరకు సేవల సరఫరాకు జి.ఎస్.టి నమోదు అవసరం లేదని, కాంపోజిషన్ స్కీమ్, త్రైమాసిక రిటర్న్లు వంటి విధానాలు ఎం.ఎస్.ఎం.ఈ లకు భారీ ఉపశమనం కలిగిస్తున్నాయని మంత్రి తెలిపారు. దేశ వ్యాప్తంగా 31 జనవరి 2026 నాటికి 7.61 కోట్లకు పైగా ఎం.ఎస్.ఎం.ఈ లు నమోదు అయ్యాయని, వీటి ద్వారా సుమారు 33.5 కోట్ల మందికి ఉపాధి లభిస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. స్టార్టప్ ఇండియా, అటల్ ఇన్క్యుబేషన్ కేంద్రాలు, ఎస్.టి.పి.ఐ, టి.పి.డి.ఈ 2.0, బి.ఐ.ఆర్.ఎ.సి, ఎ.ఎస్.పి.ఐ.ఆర్.ఈ వంటి పథకాల ద్వారా ఐటీ ఆధారిత ఎం.ఎస్.ఎం.ఈలకు ఆర్థిక, సాంకేతిక, మెంటారింగ్ మద్దతు అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ విధానాలన్నింటి ద్వారా ఎం.ఎస్.ఎం.ఈ లకు సంబంధించిన కాల వ్యయం, ఆర్థిక భారం, పేపర్ వర్క్ గణనీయంగా తగ్గి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మెరుగుపడిందని తెలిపారు.

# అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారు

## జై భీమ్రావు భారత్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు చిన్న చెన్నప్ప



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తున్న పెద్దలకు వ్యతిరేకంగా తాను హైకోర్టును ఆశ్రయించాననే అక్కసుతో తన పైన, తన వద్ద పనిచేసే కూలీల పైన నంద్యాల జిల్లా కోమిడి గుండ్ల సీఐ రమేష్ బాబు అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని జై భీమ్రావు భారత్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు చిన్న చెన్నప్ప ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో దూషించడమే కాక తీవ్ర దుర్భాషలాడి శారీరకంగా మానసికంగా తనను తన వారిని హింసించారని ఆయన ఆరోపించారు. తమ పైన ఉన్న అక్రమ కేసులు తొలగించి తమకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జై భీమ్రావు భారత్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు చిన్న చెన్నప్ప మాట్లాడుతూ నంద్యాల జిల్లా కమిటీ మండల సీఐ రమేష్ బాబు తమపై కక్షగట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. కొమిలిగుండ్ల మండలంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు స్థానిక రాజకీయ నాయకులు అధికార దుర్వినియోగం చేసి ప్రయత్నించడంతో తాను వ్యతిరేకించానన్నారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించి స్టేటస్కో తేవడంతో పెద్దలు తమ పలుకుబడితో తనను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. తన వద్ద పనిచేసే బందెల ప్రభాకర్ కస్తూరి సల్మాన్ లను కూడా వేధిస్తూ తనకు వ్యతిరేకంగా కేసులు పెట్టమని బలవంతం చేశారని తెలిపారు. బాధితులు బందెల ప్రభాకర్ కస్తూరి సల్మాన్ మాట్లాడుతూ తమ యజమాని అయిన చిన్న చెన్నప్ప కు వ్యతిరేకంగా తప్పుడు కేసులు పెట్టమని కొమిడిగుండ్ల సీఐ రమేష్ బాబు తమను స్టేషన్కు తీసుకెళ్లి వేధించారని లాఠీలతో కొట్టారని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. దళితులమైన తమను కులం పేరుతో దూషిస్తూ దుర్భాషలాడారని వివరించారు. తమపై అక్రమంగా నమోదు చేసిన కేసులను తొలగించాలని తమకు ప్రాణ రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. సిఐ రమేష్ బాబు ప్రమేయం లేకుండా ఈ కేసులను నిష్పాక్షకంగా దర్యాప్తు చేయించాలని కోరారు. విలేకరుల సమావేశంలో పలువురు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాన్ని పెంపొందించాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి5వ తరగతి విద్యార్థులో తెలుగు ఇంగ్లీషు లెక్కలు అంశాలలోఅభ్యసనా సామర్థ్యాల స్థాయిని పెంపొందింపచేయాలని ఉయ్యూరు డి.వై.ఇ.ఓ. ఐ.పద్మారాణి ఆదేశించారు. గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండలంలోని పది జిల్లా పరిషత్ పాఠశాలలు, రెండు యుపి పాఠశాలలు, 46 ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో "గ్యారంటీ ఫౌండేషన్ లిటరసీ న్యూమరాలజీ"75 రోజుల యాక్షన్ ప్లాన్ పై (జి. ఎఫ్.ఎల్.ఎన్) సమావేశం నిర్వహించారు. ప్రాథమిక విద్యార్థులకు మార్చి నెలాఖరు నాటికి నిర్వహించే ముగింపు పరీక్షలకు విద్యార్థుల స్థాయి పెంచే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎఫ్ఎల్ఎన్ స్పెషలాఫీసర్, డైట్ (అంగులూరు) అధ్యాపకులు గోపాలకృష్ణ, ఎంఇఓ లు ఏ. భాను ప్రకాష్, కే. శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుఎన్. ఉమా శ్రీ,, అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, వి.వి. సంజీవరావు, సీ.ఆర్.పి.లు తాతా సమర్పణ రావు, కే. ఆంజనేయులు, సిహెచ్ శ్రీమన్నారాయణ, పి.కృష్ణార్జున సిహెచ్ నాగరాజు, సిహెచ్ నాగ హిమజ, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో సెల్ ఫోన్ రికవరీ



**పామర్రు మేజర్ న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానంతో ఒక మహిళ పోగొట్టుకున్న సెల్ ఫోన్ గుర్తించి తిరిగి ఆమెకు అందించినట్లు పామర్రు ఎస్సై-2 జి. విజ యభాస్కర్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం పామర్రు గ్రామా నికి చెందిన యార్లగడ్డ యశస్వి సెల్ ఫోన్ పోయినట్లుగా ఫిర్యాదు చేసింద న్నారు. ఈ ఫిర్యాదు మేరకు ఎస్సై విజయ భాస్కర్, సిబ్బంది ఆమె పోగొట్టుకు న్న మొబైల్ ఫోన్‌ను సాంకేతిక పరిశీలనతో విచారణ చేసి ఫోన్ గుర్తించి స్వాధీ నం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆమెకు మొబైల్ ను స్వాధీన పర్చినట్లు తెలిపారు. తక్షణ స్పందనతో సహకరించిన పామర్రు పోలీసులకు యశస్వి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విజయభాస్కర్ మాట్లా డుతూ మొబైల్ ఫోన్‌లను ఎవరైనా పోగొట్టుకున్న యెడల, త్వరగా గుర్తించేం దుకు తమ సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.

## జనసేన కార్యకర్తకు వైద్య ఖర్చులకు సహాయం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళం పంచాయతీలోని శీలం వారిపాలెంకు చెందిన జనసేన కార్యకర్త ఘంటసాల నాగు ఇటీవల కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. గతంలో జరిగిన ప్రమాదం కారణంగా ఆయనకు ఈ శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) నాగును ఆయన నివాసంలో పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జనసేన పార్టీ నాయకులు మాదాసు వినయ్, గాదె వెంకట దుర్గా ప్రసాద్, టీడీపీ కార్యదర్శి జీళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్లు యూనియన్, కేంద్ర కార్మిక సంఘాల ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 12 వ తేదీ జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, మండల కేంద్రమైన మొవ్వ లో సిడిపిఓ ప్రసన్న విశ్వనాథ్ కు అంగన్వాడి కార్యకర్తలు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మొవ్వ ప్రాజెక్టు స్థాయి సంఘ అధ్యక్షులు రాజారత్నం మాట్లాడుతూ నాలుగు కార్మిక కోడ్లు, వాటి నియమాలను రద్దు చేయాలని, అంగన్ వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీలను కార్మికులుగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులను కల్పించాలని, మంచి నాణ్యమైన ఆహారం, సరైన ప్రీ-స్కూల్ విద్యతో సంస్థాగతీకరించాలని ఇసిసిఇ హక్కు కోసం చట్టం చేయాలని,అంగన్వాడీ వర్కర్లను గ్రేడ్ 3 హెల్పర్లు ను గ్రేడ్ 4 ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 45,46వ ఐఎల్సి సిఫార్సుల ప్రకారం స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు, పెన్షన్, పిఎఫ్,ఇఎస్ఐ సామాజిక భద్రత సౌకర్యాలు అమలుచేయాలని, అంగన్వాడీ కార్యకర్తలకు లకు నెలకు 26,000 కనీస వేతనాలు 10,000 పెన్షన్ చెల్లించాలని, రిటైర్ అయిన అంగన్వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని, ఐసిడిఎస్ ను ఏరూపంలోనూ ప్రైవేటీకరించరాదని, ఎస్ఆర్ఎస్ యొక్క ఇకెవైసి పేరుతో లబ్దిదారులను తొలగించరాదని, డిజిటలైజేషన్ ఎఫ్ఆర్ఎస్ పేరుతో అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లను వేధించకూడదని, పెన్షన్ పంపిణీ అప్పగించరాదని, జిల్లాలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ చనిపోయిన వారికి మట్టి ఖర్చులు వెంటనే ఇవ్వాలని రాజారత్నం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి శివకుమారి, విజయలక్ష్మి, లక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు.




## మీడియా ఎక్స్పో విస్తరణ కోసం మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్, బిజినెస్ లైవ్ ట్రేడ్ ఫేర్స్ భాగస్వామ్యం

**విజయవాడ మేజర్ న్యూస్ :** మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్ ట్రేడ్ ఫేర్స్ ఇండియా, బిజినెస్ లైవ్ ట్రేడ్ ఫేర్స్ మధ్య కుదిరిన ఈ వ్యూహాత్మక ఒప్పందం ప్రకారం, 'సైన్ ఇండియా ఎక్స్పో' ఇకపై మీడియా ఎక్స్పోగా రూపాంతరం చెందనుంది. ఈ మార్పుతో మీడియా ఎక్స్పో కోచి, మీడియా ఎక్స్పో హైదరాబాద్' ప్రారంభం కానున్నాయి. అలాగే, సైన్ ఇండియా ఎక్స్పో చెన్నై' ఇకపై మీడియా ఎక్స్పో చెన్నై బ్యానర్ కింద కొనసాగుతుంది. ఈ చర్య ద్వారా మీడియా ఎక్స్‌పో తన ఉనికిని మూడు నగరాల నుండి చెన్నై, హైదరాబాద్, కొచ్చి, ముంబై, న్యూఢిల్లీ నహారాలకు గణనీయంగా విస్తరించుకుంది. ముంబై, న్యూఢిల్లీ మరియు చెన్నైలలో 56 విజయవంతమైన ఎడిషన్లను నిర్వహించిన మీడియా ఎక్స్‌పో, ఇప్పుడు కొచ్చి, హైదరాబాద్ చెన్నై అనే మూడు దక్షిణాది మార్కెట్లలో ప్రాథమిక ఎగ్జిబిషన్ ప్లాట్‌ఫామ్‌గా మారనుంది. ఈ భాగస్వామ్యం ఈ ప్రాంతంలోని బలమైన వ్యాపార సామర్థ్యాన్ని వినియోగించుకుంటూ, మరింత విస్తృతమైన ఎగ్జిబిషన్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తుంది.

## ఐఐటి రూర్కీతో అమెజాన్ భాగస్వామ్యం

**విజయవాడ మేజర్ న్యూస్ :** వ్యవసాయ వ్యర్థాల నుండి వినూత్న ప్యాకేజింగ్ సామగ్రిని అభివృద్ధి చేయడానికి అమెజాన్ ఇండియా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీతో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. కలపేతర కాగితం సాంకేతికతను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. వర్జిన్ కలప గుజ్జుపై ఒత్తిడిని తగ్గించేందుకు, వ్యవసాయ వ్యర్థాలను దహనం చేయకుండా మళ్లించేందుకు ఈ సాంకేతికత తోడ్పడనుంది. తేలికైనవే అయినప్పటికీ, ఈ బలమైన ప్యాకేజింగ్ పదార్థాలు సంప్రదాయ కలప గుజ్జు కాగితం లేదా ప్లాస్టిక్ సంచులకు బదులుగా తిరిగి వాడదగిన, ఇంట్లోనే కంపోస్ట్ చేయగల ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. ఈ పరిశోధన గోధుమ గడ్డి, బగాస్ వంటి పంట అవశేషాలను పేపర్ మెయిలర్స్ తయారీకి పనికొచ్చే అధిక-నాణ్యత గుజ్జుగా మార్చడంపై దృష్టి పెడుతుంది.

## నాగ రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కైలే



**పామర్రు మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు అరేపల్లి నాగరమేష్ తల్లి అనారోగ్యం కారణంతో మరణించగా మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పామర్రు లోని నాగ రమేష్ నివాసానికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లిన అనిల్ కుమార్ ఆమె అనారోగ్యానికి సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, తాడిశెట్టి శ్రీనివాసరావు తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌టిటిపిఎస్‌సీఈని కలిసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహింపట్నంలోని విటిపిఎస్ కార్యాలయంలో ఎస్ ఈ ని జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి తారకరామ ఎత్తిపోతల పరిధిలో ఉన్న సాగునీటి ఎద్దడిని తీర్చి నీటిని విడుదల చేసి రైతాంగానికి రబి పంటకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యూరు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



### పతాకాల వీరుడికి ఘనస్వాగతం

**పెడన, మేజర్ న్యూస్ :** నేపాలలో జరిగిన ప్రపంచ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశము నుండి పెడన పట్టణానికి చెందిన కర్ణభక్త కులానికి చెందిన వరద భీమేశ్వరరావు 9 స్వర్ణ పతాకాలు సాధించి తిరిగి వచ్చిన అత నికి పట్టణ ప్రజలు స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఘనస్వాగతం పలికారు. ఈ మేరకు ప్రజలు భారీగా అక్కడకు చేరుకొని ఆయనకు స్వాగతం పలికి భారీ బాణా సంచ కాల్చి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరారు. ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ ప్రపంచ స్థాయి పవర్ లిఫ్టింగ్ పో టీలలో భారతదేశానికి 9 స్వర్ణ పత కాలను సాధించామని తెలిపారు. భారత దేశ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పట్టణ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

### సీఎం సమావేశానికి నీటిసంఘాల ప్రతినిధులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మన నీరు మన భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర అంశంపై జలవనరుల శాఖ ఆధ్వర్యంలో అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి సాగునీటి సంఘాల ప్రతినిధులు చల్లపల్లి నుంచీ తరలివెళ్లారు. గురువారం ఉదయం ఇరిగేషన్ శాఖ ఏఈఈ వి.రామ్ కుమార్ పర్యవేక్షణలో చల్లపల్లి ఇరిగేషన్ కార్యాలయం నుంచీ ప్రత్యేక బస్సులో అమరావతి బయల్దేరి వెళ్లారు. చల్లపల్లి డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. నీటిసంఘాల అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, మత్తి నాగమల్లేశ్వరరావు, భోగిరెడ్డి సాంబశివరావు, వేములపల్లి పిచ్చేశ్వరరావు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, టీడీపీ నేతలు, ఇరిగేషన్ కార్యాలయ సిబ్బంది అమరావతి వెళ్లిన వారిలో ఉన్నారు.

### ఖోఖో టోర్నమెంట్‌లో యల్.బి.ఆర్.సి.ఈ ప్రతిభ



**మైలవరం,మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో కాకినాడ జె.యన్.టి.యు పరిధిలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న అంతర కళా శాల సెంట్రల్ జోన్ ఖో -ఖో టోర్నమెంట్ ( బాల బాలికల)విభాగాల్లో పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే అప్పారావు తెలిపారు. ఈ టోర్నమెంట్ లోభాగంగా యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. ఎస్.హనుమా నాయక్, సివిల్ ఇంజనీరింగ్, ఫైన ల్ ఇయర్, పి.భారవ తేజ, మెకానికల్ ఇంజనీరింగ్, ఫైనల్ ఇయర్ విద్యా ర్థులు జె.యన్.టి.యు.కె యూనివర్సిటీ టీమ్ కి ఎంపిక అయ్యారు. వీరు కర్ణాటకలోని దావణగెరె యూనివర్సిటీ లో జరిగే టోర్నమెంట్ లో పాల్గొంటా రని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థుల్నీ, శిక్షణ ఇచ్చిన ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా. రాజ్ కుమార్, అసిస్టెంట్ ఫిసికల్ డైరెక్టర్ఎస్.దుర్గా రెడ్డి, ఎమ్.బేబీ రాణిలను కళాశాల ప్రెసిడెంట్ శ్రీ.జి.శ్రీని వాసరెడ్డి,ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

### ఇంటర్నేషనల్ బాడీ బిల్డింగ్ గోల్డ్ ఛాంపియన్ బీరం ప్రశాంత్‌కు అభినందనలు తెలిపిన గడ్డంరాజు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో తొమ్మిది దేశాల బాడీ బిల్డర్స్ పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. మచిలీపట్నం కు చెందిన బీరం ప్రశాంత్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం విధితమే, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మచిలీపట్నం కోనేరు సెంటర్లో మిత్రులు నేపాల్లో జరిగిన పోటీల్లో విజయం సాధించిన అనంతరం ప్రశాంత్ భారతదేశ జాతీయ జెండా చేతబట్టిన కటౌట్ ను ఏర్పాటుచేసి కేక్ కట్ చేయించారు ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు పాల్గొని ప్రశాంత్ కు అభినందనలు తెలిపారు.

# కూటమి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూడలేకే ఆరోపణలు



## తిరుపతి లడ్డు విషయాన్ని ప్రక్కదోవ పట్టించేందుకే ఆరోపణలు

### జనసేన ఇన్చార్జి తాడిశెట్టి నరేష్

**పామర్రు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతుంటే వైసీపీ శ్రేణులు చూడలేకపోతున్నాయని జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ విమర్శించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు పామర్రులోని జనసేన పార్టీ కార్యాల యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై ప్రజలందరూ ఆదరణ చూపిం చడంతో పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డికి భయం పట్టుకుం దని ఎద్దేవా చేశారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ ఒక శాడిస్ట్ లా ప్రవర్తిస్తున్నా రన్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని సిబిఐ సిట్ నివేదించిందని పేర్కొన్నారు. కానీ వైఎస్ఆర్సిపి నాయకులు తిరుపతి లడ్డులో కల్తీ జరగలేదని సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందని ప్రచారం చేసుకోవడం, మేము నీతిమంతులమని డప్పు కొట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్డిడిబి నివేదికలో జంతు కొవ్వు కలిసింది దీనిపై విచారణ చేయాలని ఆ నివేదికలో పేర్కొన్నారన్నారు. సిట్ విచారణ జరిపి అసలు లడ్డూలో ఒరిజినల్ నెయ్యి వాడలేదు కల్తీ నెయ్యి వాడారని స్పష్టంగా తేల్చి చెప్పిందన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం దాన్ని డైవర్ట్ చేస్తూ అంబటి రాంబాబుని ఒక పావులా వాడుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మాకు క్షమాపణ చెప్పాలి అని జగన్మోహన్ రెడ్డి పేర్కొనడం, తాము నీతిమంతులం అని గగ్గోలు పెట్టడం ఎంతో హాస్యాస్పదంగా ఉందన్నారు. నిజంగా ఈ సిట్ నివేదిక ప్రజల దగ్గరికి వెళ్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్మోహన్ రెడ్డిని చెప్పు దెబ్బలతో కొడతారని పేర్కొన్నారు. వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే మీకు ఎందుకంత భయమని ప్రశ్నించారు. మీరు సిద్ధం సభలు పెట్టి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఫోటోలను మీ గంజాయి బ్యాచ్‌తో కొట్టించి శునకానందం పొందింది నిజం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ఈ విషయాన్ని డైవర్ట్ చేసేందుకు అంబటి రాంబాబు తో చంద్రబాబుని ఇష్టం వచ్చినట్టు బూతులు తిట్టించారని స్పష్టం అవుతోందన్నారు. అందర్నీ బూతులు తిట్టించ డానికి అంబటి రాంబాబు, జోగి రమేష్, కొడాలి నాని లను జగన్మోహన్ రెడ్డి వెంటబెట్టుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. స్వంత చెల్లి పసుపు చీర కట్టుకుంటేనే ఓర్చుకోలేని శాడిస్ట్ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఆయన స్వంత మీడియా చానల్స్‌లో తన చెల్లిని ఎంత ఇబ్బంది పెట్టాడో అందరికి తెలిసిందేనన్నారు.

జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబుని సంస్కారవంతుడని పొగుడుతున్నారని, కానీ ఆయనకు ట్రిబుల్ ఎక్స్ రాంబాబు అనే పేరు ఉన్న విషయం మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ట్రిబుల్ ఎక్స్ రాంబాబు అని బిరుదు ఇచ్చింది కూడా సంజనా, సుకన్య అనే మహిళలు అని పేర్కొన్నారు. సంజన, సుకన్య లను అడిగితే అంబటి రాంబాబు అంటారో, ట్రిబుల్ ఎక్స్ రాంబాబు అంటారో తెలుస్తుందంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అంబటి రాంబాబు ఒక కాపు నాయకుడు, కాపు టైగర్ అని చెబుతున్నారని, కాపులను పచ్చి బూతులు తిట్టిన విషయం రాష్ట్రంలోని ప్రతి ఒక్క కాపునకు తెలిసిన విషయమేనన్నారు. కాపులకు ఆరాధ్య దైవం అయిన వంగవీటి మోహన్ రంగా అనే వ్యక్తి నాకు తెలవదని అంబటి రాంబాబు అన్నప్పుడే ఆయన ఎటు వంటి వ్యక్తిత్వం కలిగిన కాపు నాయకుడో రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలిసిం దన్నారు. అటువంటి రాంబాబును వెనకేసుకుని రావడంతో జగన్మోహన్ రెడ్డి ప్రజలలో మరింత చులకన అయ్యారని నరేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఈఏడాది మార్చి 16వతేది నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి సల్పాలని ఉయ్యూరు డివిజన్ విద్యా శాఖాధికారి ఐ.పద్మారాణి సూచించారు. గురువారం మండల పరిధిలోని కోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిం చారు. గత ఏడాది డిసెంబర్ 6వ తారీకు నుంచి కొనసాగిస్తున్న వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలుపై ఆరా తీసి సబ్జెక్టు వారీగా సంబంధిత ఉపా ధ్యాయులతో రివ్యూ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు 27 మందికి 25 మంది హాజరు కాగా గైర్హాజరైన ఇద్దరు విద్యార్థులపై ఆరాతీసి పాఠశాల కు రాకపోవడానికి కారణాల వివరాలను సేకరించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహించి సాయంత్రం కూడా నిర్వహించే పరీక్షలలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు కూడా ఏ గ్రేడ్ లోనికి వచ్చే విధంగా సబ్జెక్టు వారీగా బోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ప్రధానోపాధ్యాయులు వి. సమాధానరావు, ఎంఈఓ-1 ఏ. భాను ప్రకాష్ పాల్గొన్నారు.

### శ్రీ వీరాంజనేయ స్వామికి వెండి కుంభహారతి



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉండ్రపూడి - పోల వరం అడ్డరోడ్డు వద్ద వేంచేసి ఉన్న శ్రీ వీరాం జనేయస్వామి దేవాల యానికి భక్తురాలు వెండి కుంభ హారతిని బహుకరించారు. విజ యవాడకు చెందిన యార్లగడ్డ బసవపూర్ణ స్వామివారికి 280 గ్రాముల వెండితో తయారుచేయించిన సుమారు 70 వేల రూపాయలు విలువ కలిగిన కుంభహారతిని గురువారం ఆలయ పాలకవర్గ కమిటీ చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా దేవస్థానానికి అందజేశారు. అలాగే పామర్రు గ్రామానికి చెందిన తమ్మా సత్తిరెడ్డి సతీమణి తమ్మా మాధవి కుమారి పేరున 5 00 డిస్పోజల్ గ్లాసులను దేవస్థానానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పివిఎన్వి ప్రసాదరావు, ఆలయ పాలకవర్గ కమిటీ సభ్యులు యార్లగడ్డ రమేష్ బాబు, చిల్లర వీర సాంబశివరావు, ఈడే గంటేశ్వరరావు, డి.పద్మ, కె. అంకమ్మ, వడ్లాది శివరామకృష్ణ, నల్లూరి నాంచారమ్మ, ఎం.నీరజ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన..

### ప్రశ్నించే గొంతులను అణిచివేయాలనే లక్ష్యంతోనే దాడులు

### వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్

**పామర్రు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే లక్ష్యంతో తమ పార్టీ నాయకులపై దాడులు చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. జోగి రమేశ్ ఇంటిపై దాడి జరిగిన నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ నివాసానికి నియోజకవర్గంలోని పలువురు నాయకులతో కలిసి అనిల్ కుమార్ వెళ్లి రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దాడి జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను జోగి రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పామర్రు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రశ్నించే గొంతులను అణచి వేయాలనే లక్ష్యంతోనే ఇటువంటి దాడులకు పూనుకుంటోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీసుల వైఫల్యమే దాడులకు కారణమని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జోగి రమేష్ కుటుంబానికి




పూర్తి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో కైలే అనిల్ కుమార్ తో పాటు పామర్రు ఎంపీపీ డాక్టర్ అశోక్ కుమార్, ఆ పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర రెడ్డి, జొన్నల రామమోహన రెడ్డి, గోగం సురేష్, కొడాలి రాంబాబు, ఆరుమళ్ళ రమాదేవి, ఉప్పలపాటి జ్యోతి తదిరులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**పెడన, మేజర్ న్యూస్:** పట్టణంలో ఎక్కడా కూడా లో వోల్టేజీ సమస్య ఉండ కూడదని విద్యుత్తు సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే కార్తి కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పడమట వీధి లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. అనంతరం విగ్నేశ్వర ప్రార్థన మందిరంలో జరిగిన సభకు జక్కుల మల్లిఖార్జునరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పెడన పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారంలో అందరి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు.మాపై ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వం మద్దతు పలికిన ప్రజల సమస్యల తీర్చడమే మేము లక్ష్యంగా పని చేస్తున్నామని, సమస్య పరిష్కారం అయినప్పుడు మనస్సు తృప్తిగా ఉంటుంది అని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఆవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని కోరారు. ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ వైసీపీ నాయకులు మాటతీరు,వ్యవహార తీరు మారకపోవడం బాధాకరమని అన్నారు. ప్రతి ఒక్కరు సోలార్ పవర్ ను వినియోగించుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన మందిరం కమిటీ సభ్యులు ఇక్కడ ట్రాన్స్ ఫార్మర్ అవసరం ఉందని తెలియజేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సహకారంతో సమస్య పరిష్కారంలో అధికారాలు సహాయం ఎంతో ఉందని అన్నారు.

పడమట వీధిలోని సమస్యలను త్వరలోనే పరిష్కార మార్గాలు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సహకారంతో చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రధాన సమస్య అయిన గ్రామ కంఠం సమస్య కూడా త్వరలోనే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే పెడన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గార్ల సహకారంతో త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని అన్నారు.పెడన పట్టణంలో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కలంకారీ క్లస్టర్ ఏర్పాటు కూడా త్వరలోనే జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కట్టా హేమసుందరమూర్తి, ఏ.ఈ ఏడుకొండలు, కాంట్రాక్టర్ అర్జా సత్యనారాయణ, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య తదితరులు ప్రసంగించగా కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన మందిరం సభ్యులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నేత బుల్లి జన్మదిన వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గుడి సెంటర్‌లో జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) జన్మదిన వేడుకలు అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను పజ్జూరు బుల్లి చేత మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, జి.కొండూరు పిఎసిఎస్ అధ్యక్షులు పజ్జూరు శ్రీనివాసరావు, మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉయ్యూరు రమణ, నక్కనబోయిన తిరుపతిరావు, గ్రామ పార్టీ సెక్రటరీ బడుగు రమేష్, వేల్పుల నగరత్నం, పజ్జూరు జగన్, పజ్జూరు శ్రీను, చంద సుబ్బారావు, ప్రత్తిపాటి ఆదం, పల్లా దుర్గరావు, తదితరులు కట్ చేయించి, లడ్డు బుంది స్థానికులకు పంచిపెట్టారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన నిఖిలశ్రీకి అభినందనలు



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్:** ఇటీవల ఎపిపియస్సీ విడుదల చేసిన గ్రూప్-ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ పంపికైన భాగం నిఖిలశ్రీని ఇబ్రహీం పట్నం మండలంలో కొండపల్లి ఎ.బి.యం పేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డావ శృంగారపు సారధి, ఆయన కుమార్తె సాయి వసుధలు మర్యాదపూర్వకంగా కలిసి ఆమె సాధించిన ఘనవిజయాన్ని అభినందించారు.ఈ సందర్భంగా నిఖిలశ్రీని శాలువతో సత్కరించారు. సాయి వసుధ పుష్పగుచ్ఛాన్ని అందించి స్వీట్ తినిపించారు.ఆమె విజయం గ్రామానికే గర్వకారణమన్నారు. తాను పొందిన డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ద్వారా ప్రజలకు విస్తృతమైన సేవలందించే అవకాశం లభించిందన్నారు.ఈ ఉద్యోగం సాధించే క్రమంలో ఆమె పడిన శ్రమను,పట్టుదలను కొనియాడారు.ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులయిన వెంకటరవి శ్రీరామచంద్ర,తల్లి గీతల ప్రోత్సాహం అభినందనీయుమన్నారు. ఆమె సాధించిన విజయం నేటి ఉద్యోగార్థులకు, యువతకు స్ఫూర్తిదాయకమని డాస్.సారధి పేర్కొన్నారు.అంతేగాక త్వరలో జరుగబోయే సివిల్స్ లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# నిధుల మంజూరుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోండి





**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న రాష్ట్ర రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్దంగా అందాల్సిన బకాయిలపై చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులతో కలిసి విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలను గురువారం స్వయంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వలేని పక్షంలో ప్రభుత్వం "బాకీకి భూమి" ప్రతిపాదనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సి.పి.ఎస్. రద్దు చేసి ఓ.పి.ఎస్. పునరుద్ధరించాలన్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపాలన్నారు. తాము అధికారంలోకి వస్తే సి.పి.ఎస్. / జి.పి.ఎస్.లను సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం ఒక సంవత్సర కాలంలో చూపుతామన్న అధికార పక్ష పార్టీల ఎన్నికల హామీని ప్రస్తుత శాసనసభ / శాసన మండలి వేదికగా 2026- 2027 ఆర్థిక సంవత్సరానికి చేసే బడ్జెట్ ప్రతిపాదనలో ప్రభుత్వం స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, సంఘం డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యేలను కలిసి వారిలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.కిశోర్ కుమార్, ఇబ్రహీం, బ్రహ్మేశ్వరరావు, జోజి బాబు, పి.వి.రామారావు, మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి కె.ఇందిరా దేవి, ఎన్.టి.ఆర్. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వై.రేణుక, వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్. సుధా శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## శాశ్వత ఉద్యోగులకు ప్రత్యేక వేతన ప్యాకేజీ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రత్యేక వేతన ప్యాకేజీ ఇస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ మేనేజర్లు స్థానిక ఎంపీడీవో డి సుబ్బారావుకు గురువారం యూనియన్ బ్యాంక్ మేనేజర్లు కరపత్రం అందించారు. వారు మాట్లాడుతూ వ్యక్తిగత ప్రమాద బీమా కొరకు 18 నుండి 62 సం“ ల వరకు రూ 1. 20 కోట్లు, టర్మ్ ఇన్సూరెన్స్ రూ 10 లక్షలు, డెబిట్ కార్డుతో ఉచిత విమాన ప్రమాద బీమా రూ 2 కోట్లు, ఉచిత హాస్పిటల్ నగదు కొరకు రూ 30,000 వేలు అందించనట్లు వారు తెలిపారు. అలాగే రుణాల సదుపాయాలలో రాయితీలో రూ 25 లక్షల గృహ రుణంకు ప్రాసెసింగ్ ఫీజు 100% రాయితీ, ఇతర రుణాలు ప్రాసెసింగ్చార్జి 50% రాయితీ, గృహ రుణం పై వడ్డీ రేటు 0.05% తగ్గింపు, వాహన రుణం పై వడ్డీ రేటు 0.10% తగ్గింపు, విద్య రుణం రూ 7.5 లక్షల లోపు అగ్రశ్రేణి సంస్థలకు 0.10% తగ్గింపు, వ్యక్తిగత రుణాలు తాకట్టు వర్తించే ఆర్ఓఐలో 0.10% తగ్గింపు జరుగుతుందని స్థానిక ఎంపీడీవో డి సుబ్బారావుకు తెలిపారు. పరిపాలన అధికారి కే శ్రీనివాస్ చంద్, ఘంటసాల, శ్రీకాకుళం, కొడాలి, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు, లోవరాజు, అన్వేష్ కుమార్, కె రవివర్మ పాల్గొన్నారు.

## రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవచ్చు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** రైతులు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేసే ప్రక్రియను (ఈ క్రాప్) ఇకపై ఎవరి సహాయం లేకుండా, స్వయంగా తమ మొబైల్ ద్వారానే చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా పమిడిముక్కల గ్రామంలో రైతు కాలేషావలి మొక్కజొన్న పంటను స్వయంగా పొలం వద్దే మొబైల్ యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ ప్రక్రియను గణేష్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. రైతులు స్వయంగా తమ పొలంలోకి వెళ్లి పంట వివరాలు నమోదు చేయడం వల్ల సమాచారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. సకాలంలో పంట నమోదు చేసుకోవడం వల్ల పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ, మద్దతు ధర పొందడం సులభతరమవుతుందన్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుండి ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఆధార్ నంబర్ ఎంపిన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ పొలంలో ఉండి పంట ఫోటో తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు. ఆ తర్వాత రైతు సేవా కేంద్రం సిబ్బంది దీనిని ధృవీకరిస్తారని తెలిపారు. సాంకేతికతను ఉపయోగించుకుని పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈ నూతన విధానాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని గణేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మట్టి నమూనాల సేకరణతో అధిక దిగుబడులు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** శాస్త్రీయ పద్ధతిలో మట్టి నమూనాల సేకరణతోనే అధిక దిగుబడులు సాధించుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన పమిడిముక్కల గ్రామంలో గురువారం 'నేల ఆరోగ్యం - భూసార పరిరక్షణ' 2025-26 పథకంలో భాగంగా రైతులకు క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి సునీల్ గవాస్కర్ ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రకృతి వ్యవసాయం, గ్రామాలకు సంబంధించి భూసార పరీక్షల ప్రాముఖ్యతను అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పొలంలో మట్టి నమూనాలను శాస్త్రీయంగా ఎలా సేకరించాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. అలాగే సేకరించిన మట్టి నమూనాల వివరాలను, రైతు సమాచారాన్ని మొబైల్ యాప్ లో ఏ విధంగా నమోదు చేయాలో సిబ్బందికి, రైతులకు విశదీకరించారు. ప్రతి రైతు తమ భూమిలోని పోషక విలువల ఆధారంగా ఎరువులు వాడటం వల్ల సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుందని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎమ్.ఎమ్.టి నిర్మల, ఎఫ్.ఎమ్.టి అరుణ, టి. ఐ.సి.ఆర్.పి లతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు సునీల్, సుజని, రాజ్యలక్ష్మి, కావ్య రెడ్డి, విజయ్ చంద్ర, లక్ష్మి, చంద్రశేఖర్, పలువురు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సూచనలతో రీసర్వే పూర్తయిన హుస్సేనుపాలెం గ్రామంలో మీ భూమి మీ హక్కు ఎల్ గ్రామసభ నిర్వహించి,రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ,, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), క్లస్టర్ ఇంచార్జీ తలారి సోమశేఖరం, క్లస్టర్ ఇంచార్జీ లంకె శేషగిరి, అరిశేపల్లి ఇంచార్జ్ అమ్మిరెడ్డి శివయ్య, లంకె హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కాటం మధు,మరియు కూటమి నాయకులు పాల్గొని రైతులకు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా హుస్సేనుపాలెం రైతులు, ప్రజలు కొల్లురవీంద్రకి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమరావతి బయలుదేరిన నీటి సంఘాల అధ్యక్షులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నియమించిన నీటి సంఘాలు రైతులకు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు మండలి వెంకట్రామ్ అన్నారు. గురువారం అమరావతిలో జరిగే సాగునీటి సంఘాల సదస్సుకు కోడూరు, నాగాయలంక డీసీల పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు రెండు బస్సుల్లో అమరావతికి బయలుదేరారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ పచ్చ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బస్సుల్లో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, డీఈఈ బీబీఎస్ గణపతి, ఏఈఈలు పొన్నూరు రవితేజ, దోవారి విజయ్ కుమార్, నీటి సంఘాల అధ్యక్షులు రాజధానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బండే రాఘవ, మండలి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జాతీయ అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని పులిగడ్డ గురుకుల పాఠశాలలో సర్పంచ్ దాసరి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ మన్నే శ్రీలక్ష్మీ ఇటీవల జరిపిన కంటి పరీక్షల్లో 20 మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉందని గుర్తించారు. వారందరికీ సర్పంచ్ విజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కె.జాన్,హెల్త్ సూపర్వైజర్ కె.టీ.రామారావు, ఏఎన్ఎం నాదెళ్ల సునీత, సిబ్బంది లత, ఆశ వర్కర్లు సుబ్బమ్మ, నిర్మల, సిబ్బంది లతా తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మ గౌరవ సభ...



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** కొండపల్లిలో బీసీల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి కొత్తూరు తాడేపల్లి నుండి భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగుదేశం నాయకులు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బ్యాంకు సెంటర్లో గల ఆంధ్ర పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో జరిగే "చలో బీసీల ఆత్మ గౌరవ సభ ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి మెండెం జమలయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బీసీ నాయకులు ఈడా రామకృష్ణ, గ్రామ వార్డ్ నెంబర్ సింహాద్రి రామోజీ, చింతా సుధాకర్,కుంచం శ్రీను, షేక్ బాబావలి, ఎస్.వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సాయి ప్రవల్లికను అభినందించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రూప్ 1లో ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన మచిలీపట్నం నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ చెందిన సత్యనారాయణ పద్మావతి దంపతుల కుమార్తె సాయి ప్రవల్లిక స్వగృహముకు బండి రామకృష్ణ వెళ్లి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే సాధ్యం కానిది లేదని సాయి ప్రవల్లిక నిరూపించిందని, విద్యార్థిని విద్యార్థులు సాయి ప్రవల్లికను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. డిప్యూటీ కలెక్టర్గా ప్రజలకు సేవలందించి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభిలాషించారు. డిప్యూటీ కలెక్టర్గా ఎంపికైన సాయి ప్రవల్లిక మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల ప్రోత్సాహం తన విజయానికి కారణమని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో అభ్యసిస్తే సాధ్యం కానిది లేదని అన్నారు. ఎంతసేపు చదివాము అన్నది ముఖ్యం కాదని చదివిన ప్రతి అక్షరం మన మదిలో నిలిచేలా ఇష్టపడి చదవాలని ఒక్కో సబ్జెక్టు లో ఎక్కువ తక్కువ మార్కులు వచ్చిన ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా నిరాశ నిస్పృహకు లోను కాకుండా ఏకాగ్రతతో చదివితే ఉత్తమమైన ఫలితాలను సాధించవచ్చుని తెలిపారు. తాను చదువుకునేటప్పుడు సమయపాలన చూసుకోలేదని ప్రతి సబ్జెక్ట్ పైపట్టు సాధించానా లేదా అన్నదే ముఖ్యంగా చదివానని సాయి ప్రవల్లిక పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రజా ప్రతినిధులు అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వంపు గడవల చౌదరి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిల్లంకుర్తిపిచ్చయ్య, బుద్దాలపాలెం బ్యాంకు చైర్మన్ కొక్కులక్ష్మణ, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ వైస్ చైర్మన్ మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు వాకాలమ్మ తల్లి దేవస్థాన డైరెక్టర్ వెంకటేశ్వరరావు,పెద్ద యాదరసర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు గళ్ళా తిమోతి, యూత్ అధ్యక్షులు కూనపరెడ్డి ప్రసాద్, డివిజన్ ఇన్చార్జిలు పినిశెట్టి వేణు, మంత్రి పృధ్వి,కోలపల్లి గణేష్, సాయి ప్రవల్లిక తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండపల్లి బీసీ ఆత్మగౌరవ సభలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ




**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి బీసీల ఆత్మగౌరవ సభ అనంతరం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిసి లను అడ్డం పెట్టుకుని తన ఇంటి పై దాడి చేశారని సానుభూతి కోసం చూస్తున్న జోగి రమేష్ కి ఆనాడు అధికార మదంతో చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్ళినప్పుడు ఇవన్నీ గుర్తులేవా?లోకేష్ ను చిప్ దొబ్బిందా, పిచ్చి కుక్కల్ని కొట్టినట్లు కొడతామంటే తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు సహించలేకపోయారు. నిరసన కి వెళ్ళిన సమయంలో చిన్నపాటి సంఘటనలు జరిగి ఉంటాయి, చిన్ని సంఘటనలైనా వాళ్ళే చేశారా?ఎవరు చేశారనేది దర్యాప్తు జరుగుతుంది. దాడుల నేపథ్యంలో ఇప్పటికే 40మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి, 11మందిని అదుపులోకి తీసుకున్నారు. దాడులకు పాల్పడితే సొంత పార్టీ ఐనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు మమ్మల్ని హెచ్చరించారుబీసీల అభివృద్ధి కి పాటు పడిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ నే బీసీలంతా తెలుగుదేశం పార్టీ తోనే ఉన్నారు, బీసీలు ఐక్యంగా ముందుకు వెళ్ళి కుత్సిత రాజకీయాలను గమనించాలి సానుభూతి కోసం బీసీలను వాడుకోవాలనుకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదు.



## ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేసిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో తాము కూడా పాల్గొంటున్నామని ఆంధ్రప్రదేశ్ ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు (సిఐటియు) కార్మికులు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావుకు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఓ.గంగాధర్ మాట్లాడుతూ కార్మిక వర్గం బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని ఆ కోడ్స్ ను రాష్ట్రంలోని ప్రభుత్వం అమలుకు నడుం బిగించిందన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా 12న జరగబోయే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని, మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ డిమాండ్స్ మెనూ చార్జీ ఒక్కొక్క విద్యార్థి 20 రూపాయలు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులతో తొలగింపు ఆపాలని, ఆర్టీసీ, విద్యుత్, జాతీయ బ్యాంకులు, రైల్వే వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయరాదని డిమాండ్ చేస్తూ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం మండల అధ్యక్షులు పి.వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి శ్రీదేవి, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి టీడీపీ శ్రేణులు భారీగా తరలిరావాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ప్రమాణస్వీకారానికి టిడిపి శ్రేణులు భారీగా తరలిరావాలని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిమ్మకూరు గ్రామంలో అ జరగనున్న తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి పార్టీ శ్రేణులు అందరూ తరలిరావాలని ఆయన కోరారు. తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మస్థలంలో జరిగే ఈ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గం నుండి వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కనపర్తి కోరారు. జిల్లా పార్టీ బలోపేతానికి ఈ నూతన కార్యవర్గం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు,దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్ పార్టీ నాయకులు మండలి రామమోహనరావు, బండే రాఘవ,పరుచూరి దుర్గాప్రసాద్,ఘంటసాల రాజమోహనరావు, గుంటూరు వినయ్,నాగిడి రాంబాబు,కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాపులను అణగద్రొక్కేందుకు చంద్రబాబు కుట్ర



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కాపులను అణగద్రొక్కేందుకు కూటమి చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని, అందులో భాగంగానే మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడులకు పురిగొల్పారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం విలేఖరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీలో అంబటి రాంబాబు బలమైన నాయకుడని, తిరుపతి లడ్డూ విషయంలో వాస్తవాలు మాట్లాడుతున్నందుకే అంబటిపై కక్ష కట్టారని తెలిపారు. అంబటిని అంతమొందించేందుకే స్థానిక టీడీపీ ఎమ్మెల్యే భర్త, అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి శ్రీనివాసరావు దాడులు చేశారని చెప్పారు. నాయకులు, గూండాలు ఇనుపరాడ్లు, మారణాయుధాలతో దాడి చేశారని, ఇందులో భాగంగానే అంబటి ఇళ్ళు, కార్యాలయానికి నిప్పు పెట్టారని చెప్పారు. ఈ దాడుల్లో టీడీపీ నాయకులు ప్రత్యక్షంగా పాల్గొనడం దుర్మార్గమైన చర్య అన్నారు. దీంతో కాపులు దూరం అవుతారేమోననే ఉద్దేశ్యంతో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి టీడీపీ నిప్పు పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారన్నారు. కూటమి నాయకులు, గూండాల దౌర్జన్యాలకు వైఎస్సార్సీపీ శ్రేణులు ఎవరూ భయపడరని, రానున్న రోజుల్లో కూటమి నాయకులు అంతకంతకు మూల్యం చెల్లించుకుంటారని సింహాద్రి హెచ్చరించారు. కులాలు, మతాలకు అతీతంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పనిచేసిందని, 18 నెలలు కూట ప్రభుత్వంలో అన్నీ అక్రమాలు, అవినీతే అన్నారు.

**ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రతి మందు బాటిల్ పై మామూలు:** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సభ్యులే వసూళ్ళకు తెరతీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి లిక్కర్ బాటిల్స్ పై ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు రూ.20 నుంచి రూ.30 వసూలు చేస్తున్నారని సింహాద్రి తెలిపారు. మంత్రి పదవి రాలేదన్న బాధలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై బుద్ధప్రసాద్ చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాజుల జయగోపాల్, పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చింతలపూడి బాలు, పార్టీ నాయకులు జంపాన మురళి, గరికపాటి వెంకట కృష్ణారావుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 7న గుంటుపల్లిలో ఎన్టీఆర్ వికాస జాబ్ మేళా..

### యువత సద్వినియోగం చేసుకోవాలి..

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎన్టీఆర్ వికాస, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ – సీడాప్ సంయుక్త అధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.07.02.2026 శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు మన గుంటుపల్లి లోని జెడ్పి ఉన్నత పాఠశాల, గుంటుపల్లి, విజయవాడలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సి. మధుభూషణ్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో 10 కి పైగా కంపెనీల వారికి ఉన్న ఉద్యోగాల ఖాళీలకు ఇంటర్వ్యూస్ జరుగుతాయని తెలియజేసారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు 10 వ తరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బి.టెక్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువతి, యువకులు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు రూ.12,000/- నుంచి రూ.35,000/- వరకు వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఫిబ్రవరి 07న నిర్వహించబోయే ఈ జాబ్ మేళా కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సి. మధుభూషణ్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు సంయుక్తంగా తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user`registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళా కు రెస్యూమ్ లతో లేదా బయో డేటా ఫారం లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబర్, పాన్ కార్డ్ కాపీ, సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 82477 66718, 91546 67779 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ఒప్పో రెనో 15 సిరీస్లో రెనో15సీ ఆవిష్కరణ

**విజయవాడ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** ఒప్పో ఇండియా తన రెనో15 సిరీస్‌ను ఒప్పో రెనో15సీ లాంచ్‌తో విస్తరిస్తోంది. ఇది కోర్ రెనో అనుభవాన్ని ప్రయాణికులు, సృష్టికర్తలు, ఫోటోగ్రఫీ ఔత్సాహికులకు మరింత అందుబాటులో ఉండేలా రూపొందించింది. మెరుగైన డిజైన్ దీర్ఘకాలిక ఓర్పు, తెలివైన ఏఐ లక్షణాలను కలిపి, రెనో15సీ రెనో సిరీస్ బలాలను మరింత అందుబాటులో ఉండే ప్యాకేజీలో అందిస్తుంది. రెనో15సీ భారతదేశంలో ఫిబ్రవరి 5, 2026 నుంచి ఆఫ్టర్‌గ్లో పింక్, ట్విలైట్ బ్లూ రంగులలో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. రెనో15సీ ప్రధాన లక్ష్యం 80డబ్ల్యు సూపర్వూక్ ఫాస్ట్ ఛార్జింగ్‌తో కూడిన శక్తివంతమైన 7000ఎంఏహెచ్ బ్యాటరీ.. ఇది లీనమయ్యే అమోలెడ్ డిస్‌ప్లే, నమ్మకమైన పనితీరు, మన్నికతో పాటు కలర్ పగలస్ 16, ఇది నిరంతరం ప్రయాణంలో ఉన్న వినియోగదారులకు నమ్మదగిన రోజువారీ సహచరుడిగా మారుతుంది. రెనో15సీ లో ఒప్పో పరిశ్రమ-ప్రముఖ కోరల్ ఫ్లీస్ లాంటి స్కిన్-ఫ్రెండ్లీ వెల్వెట్ టెక్స్చర్ ప్యానెల్ ఉంది.

ఇది వేలిముద్రలను తట్టుకుంటూ చేతిలో మృదువుగా అనిపించే మృదువైన మ్యాట్ ఫినిషింగ్‌ను అందిస్తుంది. దీనికి అనుబంధంగా ఒప్పో డైనమిక్ స్టెల్లార్ రింగ్ డిజైన్ ఉంది. ఇక్కడ వదరపు-రింగ్ కెమెరా లేఅవుట్ ఉపరితలంపై కాంతి కదులుతున్నప్పుడు సూక్ష్మమైన హాలో ప్రభావాన్ని సృష్టిస్తుంది, ఇది ఫోన్‌కు శుద్ధి చేయబడిన కానీ విలక్షణమైన రూపాన్ని ఇస్తుంది. 8.14ఎంఎం, 195జి బరువుతో సన్నగా, తేలికగా ఉండే రెనో15సి, 6.57-అంగుళాల ఫ్లాట్ అమోలెడ్ డిస్‌ప్లేను ఇరుకైన 1.67ఎంఎం బెజెల్స్, ఎఫ్ హెచ్ డి ప్లస్ రిజల్యూషన్, 10-బిట్ కలర్, 92.8% స్క్రీన్-టు-బాడీ నిష్పత్తితో అద్భుతమైన వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. ఇంటెలిజెంట్ బ్రైట్‌నెస్ సర్దుబాటు వివిధ వాతావరణాలలో సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది, డిఫాల్ట్‌గా 600 నిట్‌ల ప్రకాశం, గరిష్టంగా 1400 నిట్‌ల ప్రకాశాన్ని ఇస్తుంది. ట్విలైట్ బ్లూ వేరియంట్ తెల్లవారుజాము, గెలాక్సీ నుండి ప్రేరణ పొందింది, అయితే ఆఫ్టర్‌గ్లో పింక్ సూర్యాస్తమయం యొక్క మృదువైన ఎరుపును ప్రకాశవంతమైన రంగు సూచనలతో ప్రతిబింబిస్తుంది, ఇది ఫోన్ స్టైలిష్‌గా, నమ్మదగినదిగా ఉండేలా చేస్తుంది.




### బలమైన, నమ్మదగిన, రోజువారీ సాహసాలకు సిద్ధంగా ఉండండి

వాస్తవ ప్రపంచ ఉపయోగం కోసం రూపొందించబడిన రెనో 15 సి ఒప్పో యొక్క ఆల్-రౌండ్ ఆర్మర్ బాడీని కలిగి ఉంది, స్పాంజ్ బయోనిక్ కుషనింగ్‌ను ఏరోస్పేస్-గ్రేడ్ అల్యూమినియం ఫ్రేమ్‌తో కలిపి షాక్ లను గ్రహించి, స్లిమ్ ప్రొఫైల్‌ను కొనసాగిస్తూ అంతర్గత భాగాలను రక్షిస్తుంది. ఐపి66, ఐపి68, ఐపి69 రేటింగ్‌లతో, ఈ పరికరం దుమ్ము, నీటి ఇమ్మర్షన్, అధిక-పీడన వేడి నీటికి నిరోధకతను అందిస్తుంది, ఇది ప్రయాణ, బహిరంగ, రోజువారీ పరిస్థితులలో నమ్మదగినదిగా చేస్తుంది. సెల్ ఫోన్ వెనుక భాగం ఏఐ సృష్టించిన కంటెంట్ తప్పుగా ఉండవచ్చు. కెమెరా-ఫస్ట్, క్రియేటర్-రెడీ రెనో డిఎన్ ఏకి అనుగుణంగా, ఫోటోగ్రఫీ, వీడియో రెనో 15సి అనుభవా నికి కేంద్రంగా ఉన్నాయి. రెనో 15సి 50ఎంపి అల్ట్రా-క్లియర్ మెయిన్ కెమెరా, 8ఎంపి అల్ట్రా-వైడ్ కెమెరా, 2ఎంపి మాక్రో కెమెరా, 50ఎంపి అల్ట్రా-వైడ్ సెల్ఫీ కెమెరాతో అమర్చబడి 100్ ఫీల్డ్ ఆఫ్ వ్యూతో ఉంటుంది. ఇది గ్రూప్ సెల్ఫీలు, ప్రయాణ క్షణాలకు అనువైనది. ఒప్పో యొక్క ప్యూర్‌టోన్ ఇమేజింగ్ లెన్స్‌లలో సహజ రంగులు, సమతుల్య కాంట్రాస్ట్, లైఫ్‌లైక్ ఫలితాలను అందిస్తుంది. వీడియో సృష్టికర్తల కోసం, రెనో15సి ముందు, ప్రధాన కెమెరాలలో 60ఎఫ్ పిఎస్ వరకు 4కె హెచ్ డిఆర్ వీడియో రికార్డింగ్‌కు మద్దతు ఇస్తుంది, అలాగే కదలికలో సున్నితమైన ఫుటేజ్ కోసం మెరుగుపరచబడిన అల్ట్రా-స్టెడీ వీడియోను అందిస్తుంది. స్థిరమైన ఎక్స్‌పోజర్, కలర్ మేరుగుదలతో వినియోగదారులు రికార్డింగ్ చేస్తున్నప్పుడు ముందు, వెనుక కెమెరాల మధ్య సజావుగా మారవచ్చు. అధునాతన అల్గోరిథంలు తక్కువ-కాంతి స్పష్టతను పెంచుతాయి, బ్యాక్‌లిట్ దృశ్యాలను నిర్వహిస్తాయి, స్థిరమైన స్కిన్ టోన్‌లను నిర్వహిస్తాయి, వ్లాగ్‌లు, వ్యక్తుల-కేంద్రీకృత కంటెంట్‌కు అనువైనవి. ద్యూయల్-వ్యూ వీడియో, మల్టీ-అవుట్‌పుట్ క్యాప్చర్ వంటి లక్షణాలు రికార్డింగ్‌కు అంతరాయం కలిగించకుండా ఎక్కువ సృజనాత్మక సౌలభ్యాన్ని అందిస్తాయి. రెనో 15 సిలోని వీడియో ఎడిటింగ్ 2.0 ట్రిమ్మింగ్, స్పీడ్ కంట్రోల్స్, ట్రాన్సిషన్స్, బీట్-సింక్డ్ ఎడిట్‌లు, హై-ఫ్రేమ్-రేట్ హెచ్ డిఆర్ వీడియో, మోషన్ ఫోటో సపోర్ట్‌తో సహా హై-క్వాలిటీ ఎగుమతులతో త్వరిత ఆన్-డివైస్ ఎడిటింగ్‌ను అనుమతిస్తుంది.

## లాటరీ ద్వారా బార్ల కేటాయింపు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నూతన మద్యం పాలసీ (2025–28) ప్రకారం జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లాటరీ ద్వారా బార్ల కేటాయింపు జరుగుతోందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బార్ల కేటాయింపునకు లాటరీ ప్రక్రియ జరిగింది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి ప్రత్యక్ష పరిశీలనలో ఈ ప్రక్రియ పూర్తయింది. ఈ సందర్భంగా ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో మిగిలిపోయిన 55 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా తాజాగా 21 బార్లను లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌తో పాటు కొండపల్లి, తిరువూరు మునిసిపాలిటీల పరిధి లోని ఈ బార్లకు నాలుగు లేదా అంతకంటే ఎక్కువగా దరఖాస్తులు వచ్చిన ట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి, అర్హత ఉన్న వాటికి దరఖాస్తు దారుల సమక్షంలో ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో లాటరీ ద్వారా బార్లను కేటాయించినట్లు టి.శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్వీ రామశివ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు పాటించాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఉదయం స్వాతి థియేటర్,భవానీపురం, సత్య డిజిటల్స్, రామమందిరం, ఏలూరు రోడ్డు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్వాతి థియేటర్,భవానీపురం, సత్య డిజిటల్స్, రామమందిరం, ఏలూరు రోడ్డు లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికంగా రైజ్ కావాలి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** సమాజ సమగ్రాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ముఖ్యంగా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగినప్పుడు ఆర్థిక స్వావలంబనతో పాటు కుటుంబ, సమాజ ప్రగతి వేగవంతమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్)ను కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. మహిళలను ఆర్థిక సాధికారత దిశగా నడిపించేందుకు ఏర్పాటుచేసిన ఈ కేంద్ర కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని ఆసక్తి ఉన్న మహిళలకు కూడా అవసరమైన శిక్షణ ఇచ్చి పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు ద్వారా తమతో పాటు మరో పదిమందికి ఉపాధి ఇవ్వగలిగే స్థాయికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలు పారిశ్రామిక రంగంలోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా స్థానిక వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని అన్నారు. దీనివల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ దిశగా ప్రభుత్వం మహిళలకు బలమైన చేయూతనందిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు రుణ సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ సహాయం వంటి అనేక ప్రయోజనాలను కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, సీపీవో వై.శ్రీలత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

